తిక్కన యుగం (13వ శతాబ్దం)

1. తిక్కన కాలం?

జ. క్రీ.శ. 1210 – 1280

2. తిక్కన వంశం?

జ. కొట్టరువు

3. తిక్కన తండ్రి ?

జ. కొమ్మన దండనాథుడు

4. తిక్కన పితామహుడు?

జ. మంత్రి భాస్కరుడు

5. తిక్కన మంత్రి భాస్కరుని ఏమని వర్ణించాడు?

జ. 'సారకవితాభిరాముడు'

6. 'గుంటూరు విభుడి'గా పేరొందిందెవరు?

జ. మంత్రి భాస్కరుడు

7. తిక్కన బిరుదులు?

జ. కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు

8. తిక్కన ఎవరి ఆస్థాన కవి?

జ. నెల్లూరును పాలించిన 'మనుమసిద్ధి' ఆస్థాన కవి

9. తిక్కన మొదటి కృతి పేరు?

జ. నిర్వచనోత్తర రామాయణం

10. 'నిర్వచనోత్తర రామాయణం'ను తిక్కన ఎవరికి అంకితం చేశాడు?

జ. మనుమసిద్ధికి

11. 'నిర్వచనోత్తర రామాయణం'లోని ఆశ్వాసాలు?

జ. 10

12. 'నిర్వచనోత్తర రామాయణం' రచన నాటికి తిక్కన ఏ మతస్తుడు?

జ. శైవ మతస్తుడు

13. 'రసాల్లోస మధురం' అని ఏ రచన గురించి తిక్కన చెప్పుకున్నాడు?

జ. నిర్వచనోత్తర రామాయణం

14. నిర్వచనోత్తర రామాయణంలో ఆరంభ మంగళ శ్లోకం ఏ భాషలో ఉంది?

జ. సంస్కృతంలో

15. 'అమలోదాత్త మనీషనేనుభయ కావ్య ప్రౌఢిబాటంచి శిల్పమునం బారగుడంగళావిదుడ' అని తన గురించి తిక్కన ఏ కావ్యంలో చెప్పుకున్నాడు?

జ. నిర్వచనోత్తర రామాయణంలో

16. 'నిర్వచనోత్తర రామాయణం'ను తిక్కన ఏమని చెప్పాడు?

జ. మహాకావ్యం

17. 'నిర్వచనోత్తర రామాయణం' మహాకావ్యం కాదని అన్నదెవరు?

జ. కేతవరపు రామకోటి శాస్త్రి

18. 'కవిత్రయం'లో రెండోవాడు ?

జ. తిక్కన

19. తిక్కన అనువదించిన భారత పర్వాల సంఖ్య?

జ. 15

20. తిక్కన భారత రచనను ఏ పర్వంతో ప్రారంభించాడు?

జ. విరాటపర్వం

21. 'నానా రసాభ్యుదయోల్లాసి' అని తిక్కన ఏ పర్వాన్ని గురించి పేర్కొన్నాడు?

జ. విరాటపర్వం

22. విరాటపర్వంలో ఎన్ని ఆశ్వాసాలున్నాయి?

జ. 5

23. తిక్కన తన భారతాన్ని ఏమని పేర్కొన్నాడు?

జ. ప్రబంద మండలి

24. తిక్కన తన భారత రచన ద్వారా ప్రతిపాదించిన తత్వం ?

జ. హరిహరనాథ తత్వం

25. తిక్కన తన 15 పర్వాల భారతాన్ని ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. హరిహరనాథుడు

26. 'విష్ణురూపాయ నమశ్శివాయ' అన్న కవి ?

జ. తిక్కన

27. 'హృదయాహ్లాది చతుర్థమూర్జిత కథోపేతంబు.....' అని తిక్కన ఏ పర్వం గురించి అన్నాడు?

జ. విరాటపర్వం

28. ఉత్తర గోగ్రహణం, కీచకవధ ఘట్టాలు ఏ పర్వంలో ఉన్నాయి?

జ. విరాటపర్వం

29. ద్రుపద పురోహితుని రాయబారం, ఉలూకుని రాయబారం, సంజయ రాయబారం ఏ పర్వం లోనివి

జ. ఉద్యోగ పర్వం

30. ఉద్యోగ పర్వంలో ఉన్న ఆశ్వాసాలు?

జ. 4

31. తిక్కన ఎవరిని మెత్తని పులిగా చిత్రించాడు?

జ. ధర్మరాజును

32. తిక్కన అభిమానవతి ఎవరు?

జ. ద్రౌపది

33. తిక్కన రచించాడనుకునే ఇతర అలభ్యకృతులు?

జ. 'విజయసేనము' అనే ప్రబంధం, కృష్ణ శతకం, కవిసార్వభౌమ ఛందస్సు

34. తిక్కన 'కృష్ణ శతకం' రచించినట్లు తెలిపిన పరిశోధకుడు?

జ. కందుకూరి విరేశలింగం పంతులు

35. తిక్కన కవితా రీతులు

జ. నాటకీయత, రసాభ్యుచిత బంధం, పాత్రపోషణ, రాజనీతిజ్ఞత

36. అలతి అలతి పదాలతో సంభాషణలు రాసిన కవి ?

జ. తిక్కన

37. కందపద్యాలు ఎక్కువగా రాసిన కవి?

జ. తిక్కన

తిక్కన గురించి ఇతర కవుల స్తుతి

38. 'తను కావించిన సృష్టి తక్కొరుల చేతంగా...' అన్న కవి ?

జ. ఎర్రన

39. 'ఉభయ కవిత్వ తత్వవిభావోజ్జ్వలుడు' అని తిక్కన గురించి అన్నది?

జ. మారన

40. 'కవితజెప్పి ఉభయ కవిమిత్ర మెప్పింపనంది బ్రహ్మకైన' అన్నది?

జ. మూలఘటిక కేతన

41. 'తిక్కయజ్ఞ కవేస్యూక్తి....' అని తిక్కనను స్తుతించిన సంస్కృత కవయిత్రి?

జ. గంగాదేవి(మధుర విజయంలో)

42. 'తిక్కన చేసిన సాహిత్య సృష్టి యింకొకరి వల్ల అయ్యేది కాదు' అన్నదెవరు?

జ. ఆరుద్ర

43. 'తిక్కన శిల్పపు తెనుగుతోట' అన్నదెవరు?

జ. విశ్వనాథ సత్యనారాయణ

44. 'తిక్కన కవితా శిల్పము' అనే పరిశోధన గ్రంధం రాసినవారు?

జ. కేతవరపు రామకోటయ్యశాస్త్రి

45. 'తిక్కన తీర్చిన సీతమ్మ' అనే వ్యాసాన్ని రచించింది ?

జ. రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ

46. 'కవీంద్రలోకాధరుడ'ని తిక్కన గురించి చెప్పింది?

జ. మూలఘటిక కేతన

47. తిక్కన సమకాలికులు?

జ. కేతన, మారన, మంచన

48. తిక్కన అనువాద విధానంలో అనుసరించిన పద్ధతి ?

జ. యథోచితానువాదం

49. 'భగవద్గీతోపదేశం' తిక్కన భారతంలో ఏ పర్వంలో ఉంది?

జ. భీష్మపర్వం

50. 'మహా కవిత్వ దీక్షా విధినొంది' తిక్కన రచించిన కావ్యం?

జ. మహాభారతం

51. 'జాత్యముగామి నొప్పయిన సంస్కృతమెయ్యడజొన్న...' ఇది ఎవరి కవితా లక్షణం?

జ. తిక్కన

52. 'స్వప్న వృత్తాంతం' చెప్పిన మొట్టమొదటి కవి ?

జ. తిక్కన

53. కావ్య శిల్పం గురించి తిక్కన ఏ కావ్యంలో చెప్పాడు?

జ. నిర్వచనోత్తర రామాయణంలో

54. 'విద్వత్సంస్తవనీయ భవ్య కవితావేశుని'గా తిక్కన ఎవరి గురించి చెప్పాడు?

జ. వ్యాసుడు

55. 'ద్రౌపది నివేదన' పాఠ్యభాగం ఎందులోనిది?

జ. ఉద్యోగపర్వం

56. 'కులాంగననిట్లనర్తురే'లో కులాంగన ఎవరు?

జ. ద్రౌపది

తిక్కన సమకాలికుల గురించి - మూలఘటిక కేతన

57. సంస్కృతంలో 'దశకుమార చరిత్ర'ను గద్యకావ్యంగా రాసిందెవరు?

జ. దండి

58. తెలుగులో 'దశకుమార చరిత్ర'ను రచించిందెవరు?

జ. మూలఘటిక కేతన

59. మూలఘటిక కేతన 'దశకుమార చరిత్ర'ను ఏ కావ్యంగా అనువదించాడు?

జ. చంపూ కావ్యంగా

60. తెలుగు మొట్టమొదటి కథాకావ్య కర్త ?

జ. మూలఘటిక కేతన

61. తెలుగులో మొట్టమొదటి కథా కావ్యం ?

జ. దశకుమార చరిత్ర

62. కేతన దశకుమార చరిత్రను ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. తిక్కనకు

63. 'అభినవ దండి' ఎవరి బిరుదు?

జ. మూలఘటిక కేతన

64. దశకుమార చరిత్రలో ఎన్ని ఆశ్వాసాలు ఉన్నాయి?

జ. 12

65. తెలుగులో మొట్టమొదటి స్వతంత్ర వ్యాకరణం ?

జ. ఆంధ్ర భాషాభూషణం

66. తెలుగులో మొట్టమొదటి స్వతంత్ర వ్యాకరణకర్త ?

జ. మూలఘటిక కేతన

67. తెలుగులో మొట్టమొదటి ధర్మశాస్త్ర గ్రంధం ?

జ. విజ్ఞానేశ్వరీయం

68. 'విజ్ఞానేశ్వరీయం' రచించిన కవి ?

జ. మూలఘటిక కేతన

69. 'విజ్ఞానేశ్వరీయం'కు మూలం ?

జ. యజ్ఞవల్క్య స్మృతి

మారన

70. మారన ఎవరి శిష్యుడు?

జ. తిక్కన

71. మారన కాలం?

జ. క్రీ.శ 1280 -1350

72. ప్రథమాంధ్ర మహాపురాణం?

జ. మార్కండేయ పురాణం

73. 'మార్కండేయ పురాణం' రచించిన కవి?

జ. మారన

74. 'మార్కండేయ పురాణం'లోని ఆశ్వాసాలు ఎన్ని?

జ. 8

75. మార్కండేయ పురాణాన్ని మారన ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. రెండవ ప్రతాపరుద్రుని సేనాని నాగయగన్ననికి

76. పెద్దన మనుచరిత్రకు మూలస్తంభమైన పురాణం ?

జ. మార్కండేయ పురాణం

మంచన

77. మంచన రచించిన కావ్యం ?

జ. కేయూర బాహు చరిత్ర

78. కేయూర బాహు చరిత్రలోని ఆశ్వాసాలు?

జ. 4

79. మంచన 'కేయూరబాహు చరిత్ర'ను ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. నండూరి గుండయాత్యునికి

80. 'కేయూరబాహు చరిత్ర'కు మూలం?

జ. 'విద్ధసాలభంజిక' అనే నాటకం

81. 'విద్ధసాల భంజిక' అనే నాటకాన్ని సంస్కృతంలో రచించిన కవి ?

జ. రాజశేఖర కవి

82. 'కేయూరబాహు చరిత్ర' ఏ ప్రక్రియకు చెందింది?

జ. కథాకావ్య ప్రక్రియ

83. 'కేయూరబాహు చరిత్ర'లో మొత్తం ఎన్ని కథలు ఉన్నాయి?

జ. 22

84. 'కేయూరబాహు చరిత్ర'లో నాయిక, నాయకులెవరు?

జ. మృగాంకావళి, కేయూరబాహుడు

85. 'మతిహీనుడు' పాఠ్యాంశం ఏ కావ్యంలోనిది?

జ. కేయూరబాహు చరిత్ర

86. 'మతియ కళాకృషి బీజము' అన్నదెవరు?

జ. మంచన

87. సంస్కృత నాటకాన్ని తెలుగులో చంపూ కావ్యంగా రచించిన తొలి కవి ?

జ. మంచన